ప్రజాశక్తి

ఆదివారం 4 జూన్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సామాన్యుడికీ విద్యుత్ షాక్

వినియోగ ఛార్జీలతో పాటు పెరుగుతున్న ట్రూఅప్ భారం

10 నెలలు కొనసాగుతున్న ... వసూలుకు అదనంగా మరో వడ్డన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యుత్ ఛార్జీలు ఎడపెడా పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా గృహ విద్యుత్ వినియోగదారులపై ప్రభుత్వం విపరీతమైన భారం మోపుతోంది. గతంలో ఎక్కువ విద్యుత్ వినియోగించుకునే ధనికులు, ఎగువ మధ్య తరగతి వారిపై భారం మోపే ప్రభుత్వం గత మూడేళ్లుగా అన్ని తరగుతులపై వివిధ రూపాల్లో భారం మోపుతోంది. గత ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి పేదలు, దిగువ మధ్య తరగతి వర్గాలకు ఛార్జీలను పెంచి షాక్ ఇచ్చింది. గతంలో ఏ ప్రభుత్వం అయినా 50 యూనిట్ల లోపు వినియోగించుకునే పేదలకు ఛార్జీల నుంచి మినహాయింపు ఇచ్చేవారు. ఈసారి ఒకటో యూనిట్ నుంచి ఛార్జీల పెంపును అమలు చేయనున్నారు. తక్కువ విద్యుత్ వినియోగించే వారికి మొదటి సారి ఛార్జీలు పెరిగాయి. గత కొన్ని నెలలుగా ట్రూఅప్ ఛార్జీల పేరుతో 36 నెలల పాటు భారం మోపుతున్నారు. ఇప్పటికి 10 నెలలుగా ఈ ఛార్జీలను వసూలు చేస్తున్నారు. ప్రతినెలా రూ.30 నుంచి రూ.100 వరకు అదనపు భారం పడుతోంది. 2014-2019లో డిస్కంలకు వచ్చిన నష్టాలకు సంబంధించి ఇప్పటికే ట్రూఅప్ ఛార్జీలను వసూలు చేస్తున్న ప్రభుత్వం తాజాగా 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన డిస్కంలకు వచ్చిననష్టాలకు కూడా గత నెల బిల్లు నుంచి వసూలు చేయాలని నిర్ణయించారు. తాజాగా యూనిట్‌కు రూ.40 పైసలు వసూలు చేయనున్నారు. ఇలా ఏడాదిపాటు ఈభారంపడుతుంది. దీంతో ఈనెల బిల్లులు గతనెల కంటే రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా వస్తున్నాయి. మార్చినెల బిల్లులో ఇంధన సర్దుబాటు ఛార్జీలు వసూలు చేశారు. స్థిర ఛార్జీలను కూడాపెంచారు. గత నెల రూ.400 బిల్లు వచ్చిన వారికి ఈనెల 550 వరకు వచ్చాయి.

గత ప్రభుత్వంలో తమకు రూ.200 లోపు బిల్లు వచ్చేదని గత నాలుగేళ్లలో పెరిగిన వివిధ రూపాల్లో పెరిగిన విద్యుత్ ఛార్జీల వల్ల క్రమంగా ఈ బిల్లులు రూ.500 దాటిపోతున్నాయని సాధారణ వినియోగదారులు వాపోతున్నారు. డిస్కంలు ప్రతీనెలా డిమాండ్‌ను బట్టి విద్యుత్‌ను కొనుగోలు చేస్తూ ఉంటాయి. ఈ నష్టాన్ని పూడ్చుకునేందుకు వినియోగదారుల నుంచి ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరిట వసూలు చేసుకునేందుకు గతంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్‌సీ) అనుమతి ఇచ్చింది. 2023-24 ఆర్థిక సంవత్సరం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా యూనిట్‌కు 40 పైసల వరకు వసూలు చేసుకోవచ్చని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం వస్తున్న నష్టాల ప్రకారం చూస్తే యూనిట్‌కు 80 పైసల చొప్పున ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేసేందుకు ఏడాది చివరిలో డిస్కంలు ప్రతిపాదనలు పంపే అవకాశముంది. దీంతో ఏడాది చివరిలో ప్రజలపై కరెంట్ ఛార్జీల భారం మరింతగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం 17.50 లక్షల మందిపై భారం పడుతోంది. మొత్తం జిల్లా వాసులపై రూ.30 నుంచి రూ.50 కోట్ల భారం పడనుంది. రోజుకు 17 నుంచి18 లక్షల మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. సాధారణ వినియోగ ఛార్జీల తో పాటు ట్రూఅప్ ఛార్జీలు ప్రతి యూనిటుకు సగటున 1.50 పైసలు భారం పడనుంది. వీటిపై స్థిర ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, ఆలస్యానికి అదనపు రుసుము కూడా పడనుంది. ఎక్కువ

2 లో

గుంటూరు కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్

తెనాలి రైల్వే స్టేషన్‌లో హెల్ప్‌లైన్

ప్రజాశక్తి - గుంటూరు, తెనాలి

ఒడిస్సా రైలు ప్రమాద దుర్ఘటనకు సంబంధించి తక్షణ సహాయం కోసం జిల్లా వాసులు గుంటూరు జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అవసరమైన వాళ్లు 0863 2234014 కు ఫోన్ చేసి సహాయం పొందగలరని జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెనాలి రైల్వే స్టేషన్‌లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు స్టేషన్ మేనేజర్ మాస్టర్ టివి రమణ శనివారం చెప్పారు. ఏదైనా సమాచారం కావాల్సిన వారు 227600 టోల్ ఫ్రీ నంబర్ లో సంప్రదించవచ్చన్నారు. రైల్వే అధికారులు వెల్లడించిన రిజర్వేషన్ జాబితా ప్రకారం తెనాలిలో హాల్ట్ ఉన్న యశ్వంతపూర్ హౌరా ఎక్స్‌ప్రెస్‌లో బాపట్ల నుంచి 2, విజయవాడ నుంచి 4, చీరాల నుంచి 12 మంది ఉన్నారన్నారు. వారి నుంచి ఎటువంటి సమాచారం రానందున వారందరూ క్షేమంగా ఉన్నట్లు భావిస్తున్నామన్నారు. అలాగే యశ్వంతపూర్ హౌరా, హౌరా యశ్వంతపూర్, హౌరా మెయిల్ రైళ్లను రద్దు చేసినట్లు ప్రస్తుతానికి సమాచారం ఉందన్నారు.

మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ 4లో

చింతల తండా అభివృద్ధికి చర్యలు

తండా ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు

టిడిపి నేతల్లో పెరుగుతున్న అలజడి

8లో

పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జెసి రాజకుమారి తదితరులు

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రారంభం అయ్యాయి. స్థానిక పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరులా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్‌లో పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి పరిశీలించారు. పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులపై చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు 692 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 545 మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు. 147 మంది అభ్యర్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారన్నారు. ఈ కేంద్రంలో గ్రూప్-1 పరీక్షలు జూన్ 3 తేదీ నుండి 10 వ తేదీ వరకు జరుగుతున్నందున పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిర్వహించాలని చీఫ్ సూపర్టెండెంట్ డాక్టర్ పి.రాధికకు సూచించారు. ఏపీపీఎస్సీ నుండి పరీక్షా నిర్వహకులు అసిస్టెంట్ సెక్రటరీ వెంకటలక్ష్మి, సెక్షన్ అధికారులు రమణ, గిరిజ, పరీక్షల సమన్వయ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మహబూబ్ బాషా హాజరయ్యారు.

తెనాలిలో వరుస సంఘటనలతో బెంబేలు

- హత్య.. అత్యాచారం.. దొంగతనాలు
- ప్రజల్లో తీవ్ర భయాందోళనలు
- నిఘా పటిష్టమంటున్న పోలీసులు

ప్రజాశక్తి-తెనాలి

తెనాలి పట్టణంలో వరుస ఘటనలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. మైనర్ బాలికపై పాశవికంగా అత్యాచారం.. ఈ ఘటన మరువక ముందే పట్టణంలో పట్టపగలు ఓ రౌడీషీటర్ దారుణ హత్య... ఈ రెండు ఘటనలకు తోడు వరుస దొంగతనాలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రాత్రి వేళల్లో జరుగు తున్న అఘాయిత్యాలు ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. పట్టణంలో కేవలం 12రోజుల వ్యవధిలోనే అంటే గతనెల 20 తేదీ నుంచి ఇప్పటి వరకూ చోటుచేసుకున్న వరుస ఘటనల వివరాలిలా ఉన్నాయి.

ఘటనా స్థలంలో మట్టె ప్రశాంత్ మృతదేహం (ఫైల్‌ఫోటో)

స్థానిక వైకుంఠపురం ప్రాంతం పోతురాజు కాలనీలో గతనెల 20న ఓ మైనర్ బాలిపై అత్యాచారం జరిగింది. ఆ ప్రాంతంలో నివాసం ఉండే కొప్పుల రాజు అలియాస్ సోగ్గాడు, అదే ప్రాంతంలో ఉండే మైనర్ బాలిక రాత్రి ఎనిమిగి గంటల సమయంలో షాపుకు వెళుతుండగా అటకాయించాడు. బాలికను సమీపంలోని ఇంట్లోకి తీసుకెళ్ళి దాదాపు మూడు గంటలకు పైగా నిర్బంధించి కత్తితో బెదిరించి అత్యాచారం చేశాడు. ఈ విషయం అర్థరాత్రి బాలికను విడిచిపెట్టడంతో, ఆ బాలిక బైటపడింది. బాలిక తల్లి పిర్యాదుతో నిందితుడిని రెండు రోజుల్లోనే పోలీసులు అరెస్ట్ చేశారు. మైనర్ బాలికను నిర్బంధించి అత్యాచారానికి పాల్పడటం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది.

బాలాజిరావుపేట దొంగతనం

అంగలకుదురులో దొంగతనం

ఈ ఘటన మరువక ముందే ఈనెల ఒకటిన స్థానిక పాండురంగ పేటకు చెందిన మట్టే ప్రశాంత్(28) అనే రౌడీ షీటర్‌ను దుండగులు మట్టు పెట్టారు. ఉదయం ఏడు గంటలకే చెంచుపేటలోని ఓ కన్వెన్షన్ సమీపంలో మాస్కులు ధరించిన వ్యక్తులు కత్తులతో వెంబడించి ప్రశాంత్‌ను హతమార్చి పరార య్యారు. ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న ప్రశాంత్‌పై త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉందని, గతంలో జరిగిన హత్య కేసు విషయంలో జరుగు తున్న చర్చలు ప్రశాంత్ హత్యకు దారితీసినట్లుగా ప్రాథమికంగా పోలీసు లు అంచనాగా తెలుస్తోంది. ఈ ఘటనపై కూడా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

పెరుగుతున్న దొంగతనాలు....

ఇదిలా ఉంటే పట్టణ, రూరల్ గ్రామాల్లో దొంగతనాలు ప్రజల్లో కలవరం రేపుతున్నాయి. స్థానిక

2 లో

సామాన్యుడికీ విద్యుత్ షాక్

(మొదటిపేజీ తరువాయి)

యూనిట్లు వినియోగం చకుంటే ఛార్జీలు పెరుగుతున్నాయని భావించిన వినియోగదారులు కొంత మంది అదనపు మీటర్లు ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఇలాంటి వారిని గుర్తించి ఎన్ని పోర్షన్లు ఉంటే అన్ని మీటర్లు ఏర్పాటు చేయబోమని, కుటుంబాలు ఉండాలని అంటే తమకు వంట గదులు ప్రమాణికం అని ఇటీవల అధికారులు ప్రత్యేక తనిఖీలు చేసి కొన్ని మీటర్లను రద్దుచేశారు. అలాగే ఇప్పటికే సాధారణ ఛార్జీల వసూలుతోపాటు అదనపు లోడ్ వినియోగం పేరిట ప్రతి ఏటా అదనపు డిపాజిట్లు వసూలు చేస్తున్నారు. విద్యుత్ కనెక్షను తీసుకున్నప్పుడు ఉన్న వినియోగంకు, ఆ తరువాత పెరిగిన వినియోగంకు కూడా డిపాజిట్టును వసూలు చేస్తున్నారు.

లాటరీ టికెట్ల విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి - తెనాలి

సింగిల్ నెంబర్ లాటరీ టికెట్ విక్రయిస్తున్నాడన్న సమాచారంతో ఓ వ్యక్తిని వన్ టౌన్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ఈశ్వరరావు నిషేధిత లాటరీ టికెట్లను ఆన్లైన్లో విక్రయిస్తున్నాడు. దీనిపై వచ్చిన సమాచారంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతడిచ్చిన సమాచారంతో తెనాలి రైల్వే స్టేషన్ ప్రాంతానికి మరో వ్యక్తి పై కేసు నమోదు చేయాల్సి ఉందని, విచారణ చేపట్టినట్లు వన్ టౌన్ సిఐ కె చంద్రశేఖర రావు తెలిపారు.

వ్యభిచార గృహం పై పోలీసుల దాడి

ప్రజాశక్తి - తెనాలి

రహస్యంగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. పట్టణ ఒన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక రామలింగేశ్వరపేట తోట వారి వీధిలో ఓ ఇంటిపై దాడి చేసిన పోలీసులు నిర్వాహకురాలితో పాటు మరో ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వ్యభిచార గృహం నుంచి మరో మహిళను రక్షించారు. నిర్వాహకురాలికి సహకరిస్తున్న మరో వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మేలుజాతి పశుసంపద వృద్ధికి చర్యలు

కృష్ణాజిల్లా పశుగణాభివృద్ధిశాఖ అధికారి శ్రీనివాసన్

ప్రజాశక్తి-పమిడిముక్కల (కృష్ణాజిల్లా)

కృత్రిమ గర్భదారణ పద్ధతుల ద్వారా పశుసంపద వృద్ధి చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని జిల్లా పశు సంవర్ధక అభివృద్ధి శాఖాధికారి శ్రీనివాసన్ వెల్లడించారు. జాతీయ కత్రిమ గర్భధారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం పశువైద్యశాలలో శనివారంనాడు లేగ దూడల ప్రదర్శన జరిగింది. మేలు జాతి ఆవులు, గేదెలు, దూడలను రైతులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని రైతులు పశు సంపదను వృద్ధి చేసుకోవాలని కోరారు. పశుపోషణ, గడ్డిని అందజేయటానికి ప్రభుత్వం పలు రాయితీ పథకాలను అందులో ఉంచిందన్నారు. కపిలేశ్వరపురం, హనుమంతపురం గ్రామాలకు చెందిన ఎక్కువమంది రైతులు లేగదూడలను ప్రదర్శనలో ఉంచారు. వేసవికాలంలో పశువులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. పశుసంవర్ధక శాఖ జెడి రమణయ్య, కృష్ణాపురం పశువైద్యాధికారి ఈశ్వర్, పమిడిముక్కల పశువైద్యాధికారి రామ్ నరేష్, కపిలేశ్వరపురం వైద్యాధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక పశువైద్యాధికారి వెంకటేష్‌ను రైతులు ఘనంగా సత్కరించారు. లేగదూడల పోటీల్లో కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన మొదటి బహుమతి వీరంకి రాకేష్; రెండో బహుమతి మారెళ్ల గురుప్రసాద్, మూడో బహుమతి మూల్పూరి గోవింద్, హనుమంతపురానికి మండవ రాఘవేంద్రరావు లేగదూడకు నాల్గో బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తెనాలిలో వరుస సంఘటనలతో బెంబేలు

(మొదటిపేజీ తరువాయి)

బాలాజిరావుపేటలో నివాసం ఉండే పాలమూరి కృష్ణకిషోర్ గుంటూరు కోర్టులో ఉద్యోగి. గత నెల 28న కుంటుంబంతో కలిసి ఊరెళ్ళాడు. 29న ఉదయం ఇంటి తాళాలు తీసి ఉండటాన్ని గుర్తించిన ఇంటి ఓనర్ కృష్ణ కిషోర్‌కు సమాచారం ఇవ్వటంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ దొంగతనంలో బంగారం, వెండి, నగదు వెరసి దాదాపు రూ.2.50లక్షలకు పైగా బాధితులు నష్టపోయినట్లు సమాచారం. ఈ ఘటనకు పది రోజుల ముందు ఇదే ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంటిలో దొంగతనం జరిగింది. ఇదిలా ఉంటే రూరల్ గ్రామం అంగలకుదురులో ఆర్టీసి ఉద్యోగి ఆలపాటి సాంబశివరావు ఇంట్లో గతనెల 28న భారీ చోరీ జరిగింది. సాంబశివరావు అదే రోజు రాత్రి ఊరెళ్లడంతో ఇంట్లోని కుటుంబ సభ్యులు రెండు బెడ్‌రూముల్లో నిద్రపోయారు. మెయిన్‌డోర్ పక్కనున్న కిటికీ గ్రిల్ తొలగించిన లోనికి ప్రవేశించిన దుండగులు మూడోబెడ్‌రూమ్‌లో ఉన్న బీరువాలు తెరిచి, దాదాపు 30 తులాల బంగారం, వెండి అపహరించారు. ఉదయం లేచి బీరువా తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. వీటికి తోడు రాత్రి వేళల్లో ఇళ్ళ ముందు నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాలు అపహరణకు గురికావటం, అక్కడక్కడ చిన్న చిన్న దొంగతనాలపై పిర్యాదులున్నాయి. ఏది ఏమైనా గత నెల 20 నుంచి ఇప్పటి వరకూ అంటే కేవలం 12 రోజుల్లోనే అత్యాచారం, హత్య, వరుస దొంగతనాలు ప్రజలను అభద్రతా భావానికి గురి చేస్తున్నాయి. రాత్రి వేళల్లో పోలీస్ గస్తీ పై కూడా విమర్శలొస్తున్నాయి.

నిఘా పటిష్టంగా ఉంది.... మరింత ముమ్మరం చేస్తాం

-బి.జనార్ధనరావు, డిఎస్పీ, తెనాలి

పట్టణంలో పోలీస్ నిఘా పటిష్టంగా ఉంది. లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్‌ఎంఎస్) ద్వారా ఇళ్ళకు భద్రత కల్పిస్తాం. అయితే తాళం వేసి ఊరెళ్లేవారు ముందుగా పోలీస్‌లకు సామాచారం ఇస్తే ఆ ఇంటికి కెమేరాతో పాటు అలారం బిగిస్తాం. ప్రజలకు తెలిసినా దానిని ఉపయోగించుకోవటం లేదు. దీనిపై అవగాహన పెంపొందిస్తాం. ఇటీవల పోతురాజు కాలనీలో జరిగిన అత్యాచారం కేసులో నిందితుడిని వెంటనే అరెస్ట్ చేశాం. రెండు రోజుల క్రితం జరిగిన హత్య కేసులో మృతుడు రౌడీషీటర్. ఈ కేసు కూడా రెండు రోజుల్లో కొలిక్కి వస్తుంది. ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన పనిలేదు. నేర నియంత్రణకు మరింత పటిష్ట చర్యలు తీసుకుంటాం.

6న సిఎం నంబూరు రాక

హజ్ యాత్రికుల శిబిరాన్నిసందర్శించనున్న ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పెదకాకాని మండలం నంబూరులో హాజ్ యాత్రికుల శిబిరాన్ని సిఎం జగన్ ఈనెల 6వ తేదీన సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, హజ్ కమిటీ ఛైర్మన్ బి.ఎస్. గౌస్ లాజమ్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి. రాజ కుమారి పరిశీలించారు. హజ్ క్యాంప్‌లో వసతి గదులను ఏర్పాట్లను పరిశీలించి ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు జారీ చేశారు. తొలిసారిగా గన్నవరం ఎయిర్ పోర్టులో ఏర్పాటు చేసిన ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులులకు రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో నంబూరులోని మదరస హజ్ క్యాంప్ ఏర్పాటు చేశారు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికులను కలిసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి జూన్ 6 వ తేదీన హజ్ క్యాంప్ ను సందర్శించనున్నందున అవసరమైన ఏర్పాట్లకు అధికారులందరూ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా ఆదేశించారు. హజ్ క్యాంప్ లో యాత్రికులకు అవసరమైన వసతి , ఇతర సౌకర్యాల ఏర్పాటు పనులను ఆదివారం నాటికి పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంయుక్త

కలెక్టర్ జి. రాజ కుమారి మాట్లాడుతూ హజ్ క్యాంప్ వద్ద మంచినీటి సరఫరా, పారిశుధ్యం పనులను యంటీయంసీ, జీయంసీ, పంచాయితీ అధికారులు సమన్వయంతో ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. వివిఐపీ, విఐపీ యాత్రికుల వాహనాల పార్కింగ్ కు అవసరమైన బారీకేటింగ్ పోలీసు శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనతో పాటు హజ్ క్యాంప్ పూర్తి అయ్యేవరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పటిష్ట ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి సూచించారు.

జీవితంలో ఇంత భయంకర ఘటన చూడలేదు

విజయవాడ చేరిన 10 మంది రైలు ప్రమాద బాధితులు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి, కలెక్టరేట్ (కృష్ణా)

తమ జీవితంలో ఇలాంటి దుర్ఘటన ఎప్పుడూ చూడలేదని ఒడిశా రైలు ప్రమాదంలో సురక్షితంగా భయటపడి విజయవాడ చేరుకున్న ప్రయాణీకులు ఎస్.కుమార్‌దాస్, మహుల్‌దాస్, మందిరాదాస్, రఘుబాబు, బిందుశ్రీ, రాంబాబు, మానస, బిశ్వాస్ లక్ష్మి, అబుఖసీం లష్కర్, హృదయానంద్ కన్నీటి పర్యంతమయ్యారు. ఒడిశా బాలేశ్వర్ జిల్లాలో శుక్రవారం రాత్రి ఘోర రైలు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. కోరమండల్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు యాక్సిడెంట్‌కు గురయ్యాయి. ఈ దుర్ఘటనలో పెద్ద ఎత్తున మరణాలు సంభవించాయి. విజయవాడలో దిగాల్సిన ప్రయాణికుల్లో 10 మంది శనివారం రాత్రి సురక్షితంగా చేరుకున్నారు. ఘటనా స్థలం నుంచి బాధితులను వారి ప్రాంతాలకు తరలించేందుకు ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-భద్రఖ్ రైలును రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. దీనిలో బాధితులను విజయవాడకు రాత్రి 9:30గంటలకు చేర్చారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గురైన రైలులో ప్రయాణించిన వారు మాట్లాడుతూ క్షణాల్లో మూడు రైళ్ల ప్రమాదానికి గురికావటం, ఘటన సమయంలో పెద్ద శబ్ధాలు రావటం, బోగీలు పైకి లేవటం, ఆర్తనాదాలతో తాము ఒక్కసారిగా షాక్‌నకు గురయ్యామన్నారు. తాము కూడా ఇక చనిపోతామనే భయం వేసిందన్నారు. ప్రమాణీకుల బంధువులు విజయవాడ రైల్వే స్టేషన్‌కు వచ్చి క్షతగాత్రులను తీసుకెళ్లారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, విజయవాడ రైల్వేశాఖ అధికారులు వెళ్లి క్షేమంగా చేరుకున్న ప్రమాణీలను కలిసి స్వాగతం పలికారు. ఘటనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ఘటనపై ఎన్టీఆర్, కృష్ణాజిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రెండు జిల్లాలకు చెందిన ప్రయాణికుల వివరాలు సేకరించేందుకు యంత్రాంగం తలమునకలైంది. విజయవాడ, మచిలీపట్నంలోని కలెక్టరేట్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ప్రమాదంలో జిల్లాకు చెందిన వారు ఎవరైనా ఉంటే వారి సమాచారం, వివరాల కోసం 0866-2575833 ఫోన్ నంబర్‌లో సంప్రదిం చాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు కోరారు. మచిలీపట్నంలోని కంట్రోల్ విభాగం టోల్ ఫ్రి నెంబరు08672 252572, 78934 29231లకు ప్రజలు ఎవరైనా సరే సంప్రదించొచ్చునని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజబాబు తెలిపారు. ఈ కంట్రోల్ విభాగం నిరంతరం పనిచేస్తుందని ఈ నెంబర్లు 24 గంటలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. బాధిత కుటుంబాలకు చెందిన వారు ప్రయాణికులను గుర్తించేందుకు, వారి వివరాలను తెలియజేసేందుకు ఫోటోలు, ఇతర వివరాలతో గ్రామ, వార్డు సచివాలయాల్లో కానీ తహశీల్దార్ కార్యాలయాల్లో కానీ వెంటనే సంప్రదించాలని కోరారు. కోరమండల్ రైలు నుంచి సుమారు 39 మంది ప్రయాణికులు విజయవాడలో దిగాల్సి ఉంది. వీరిలో 23 మంది వరకు వారి వివరాలు తెలుసుకొని కాంటాక్ట్ చేశారు. వీరంతా సురక్షితంగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు. యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో దాదాపు ముగ్గురు ప్రయాణికులు విజయవాడలో దిగాల్సి ఉందని, వీరి ఫోన్ నంబర్ల కోసం ప్రయత్నిస్తున్నట్లు ధికారులు తెలిపారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో కూడా ప్రత్యేకంగా హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశారు. హెల్ప్‌లైన్ నంబరు 0866 2576924ను కూడా రైల్వే అధికారులు అందుబాటులోకి తెచ్చారు.

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ఒడిశా ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకోవడంతో విజయవాడ మీదుగా ప్రయాణించే పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు మరి కొన్ని రైళ్లను దారి మళ్లించారు. మొత్తం 21 రైళ్లను సౌత్ సెంట్రల్ రైల్వే రద్దు చేసింది. 11 రైళ్లను దారి మళ్లించింది. వీటి వివరాల నిమిత్తం హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని రైల్వే అధికారులు చెబుతున్నారు. హౌరా-సికింద్రాబాద్, షాలిమార్- హైదరాబాద్, హౌరా-తిరుపతి, విజయవాడ-రాజమండ్రి, రాజమండ్రి- విజయవాడ, రాజమండ్రి-విశాఖపట్నం, విశాఖపట్నం- రాజమండ్రి, కాకినాడ పోర్టు-విశాఖపట్నం, విశాఖపట్నం-కాకినాడ పోర్టు, విజయవాడ-కాకినాడ పోర్టు, గుంటూరు-విశాఖపట్నం, విశాఖపట్నం- విజయవాడ, విజయవాడ-విశాఖపట్నం తదితర రైళ్లను 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రద్దు చేశారు. ఇక విశాఖపట్నం- గుంటూరు, దన్‌బాద్-అలెప్పీ, టాటానగర్-బెంగుళూరు, హటియా-బెంగుళూరు మధ్య నడిచే రైళ్లను దారి మళ్లించిన వాటిల్లో ఉన్నాయి.

సంతూర్ రాయల్ శాండల్ సోప్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ బ్రాండ్ సంస్థ సంతూర్ రాయల్ శాండల్ సబ్బును విడుదల చేసినట్లు కంపెనీ ప్రతినిధి రాజేష్ ఖన్నన్ ఒక ప్రకటనలో తెలిపారు. మృదువైన చర్మానికి, అద్భుతమైన సువాసన అందించే విధంగా రూపొందించినట్లు తెలిపారు. సమకాలీన, ఆధునిక, అనుభూతిని అందించే విధంగా సరికొత్తగా తీసుకువచ్చినట్లు తెలియచేశ్శారు. ఈ సబ్బులో వంద శాతం నిజమైన గంథం, గంథపు నూనె, గంథపు పొడి రెండు కలిపి ఉంటాయన్నారు. సున్నితమైనచర్మం ఉన్నవారు వినియోగించుకునేందుకు అనువుగా ఉంటుందన్నారు. డెర్మటోలాజికల్‌గా ఈసబ్బును పరీక్షించినట్లు తెలిపారు.

అమెజాన్‌లో క్యాష్‌బ్యాక్ ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: అమెజాన్ పదో వార్షికోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన అమెజాన్ డాట్ ఇన్‌లో షాపింగ్ చేసే వినియోగదారులు 10 శాతం క్యాష్‌బ్యాక్‌ను పొందే అవకాశం ఉంటుందని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ బిజినెస్ మేనేజర్ మనీష్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ పదవ వార్షికోత్సవ వేడుకలలో వినియోగదారులు, విక్రేతలు, ఉద్యోగులు, భాగస్వాములు, అందరినీ భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ:ంతోనే క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. వినియోగదారులు కనీసం రూ.వెయ్యి లావాదేవీలపై పది శాతం క్యాష్‌భ్యాక్‌ను రూ.250 వకు రాయితీని పొందే అవకాశం ఉందన్నారు. రానున్న కాలంలో మరిన్ని ఆఫర్లను తీసుకురానున్నట్లు తెలిపారు.

ఒడిశా రైలు ఘటన బాధాకరం

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదం అత్యంత విషాదకరమని వందల సంఖ్యలో పైగా ప్రయాణికులు మత్యువాత పడటం ఎంతో బాధాకరమని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించాలన్నారు.

దారి విషయంలో ఇరువురి ఘర్షణ - ఒకరికి కత్తిపోట్లు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఇంటి దారి విషయంలో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణ లో ఒకరు కత్తి పోట్లకు గురయ్యాడు. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం లక్కరాజుగార్లపాడు రజక కాలనీలో జరిగింది.(గామానికి చెందిన సత్తెనపల్లి శ్రీనివాసరావు కు సత్తెనపల్లి కోటేశ్వరరావు కు మధ్య ఇంటి బాట విషయంలో సంవత్సరం కాలంగా వివాదం నెలకొంది. అయితే శనివారం రాత్రి ఇరువురికి ఘర్షణ చోటు చేసుకుంది దీంతో సత్తెనపల్లి శ్రీనివాసరావు ను కోటేశ్వరరావు కత్తితో దాడిచేసిన పొడిచాడు తీవ్రంగా గాయ పడ్డిన శ్రీనివాసరావు రావును సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు శ్రీనివాసరావు

నాగార్జునకొండను సందర్శించిన ఒరిస్సా హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునకొండను ఒరిస్సా హైకోర్టు న్యాయమూర్తి ఆర్కే పట్నాయక్ శనివారం కుటుంబ సమేతంగా సందర్శించారు.పర్యాటక లాంచీ లో కొండకు చేరుకొని అక్కడ మ్యూజియంలో ఉన్న బుద్ధుని శిలా ఫలకాలను, రాతి పనిముట్లు, మాన్యుమెంట్స్ ఉన్న సింహశవిహార్, మహాస్థూపం, అశ్వమేధ యాగశాల, స్నానఘట్టం తిలకించారు. గైడ్ సత్య నారాయణ నాగార్జునకొండ ప్రాముఖ్యత గురించి వివరించారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి మహిళలు శనివారం పాలాభిషేకం చేశారు. ఇటీవల జరిగిన మహానాడు లో ప్రజారంజక మైన మ్యాని ఫెస్టో విడుదల చేసిన సందర్భంగా టిడిపి సత్తెనపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మహిళలు చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సత్తెనపల్లి రాఘురాం నగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యెలినేడి రామస్వామి కోమటినేని శ్రీనివాసరావు తెలుగు మహిళలు పాలడుగు వాణి, నర్రా సుజాత, కోనంకి సాహిత్య,వై విజయ,చుక్కపల్లి శాంతకుమారి తెదేపా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి వివరాలు తెలిస్తే సమాచారమివ్వండి

అచ్చంపేట ఎస్ఐ కె.రవీంద్ర

ప్రజాశక్తి-అచ్చంపేట

అచ్చంపేట మండలం, ఓర్వకల్లు గంగమ్మ తల్లి గుడి వద్ద గత మే నెల 21వ తేదీన గుర్తుతెలియని వ్యక్తి అతిగా మద్యం తాగి స్పృహ లేకుండా పడి పోయాడు. అచ్చంపేట పోలీసులు 108 అంబులెన్సు లో గుంటూరు జిజిహెచ్‌కు తరలించగా సదరువ్యక్తి హాస్పిటల్ లో మే 22వ వ తేదీన మృతి చెందాడు.చనిపోయిన వ్యక్తి వయస్సు సుమారు 50 సంవత్సరాలు , ఎత్తు సుమారు 5'7" అంగుళాలు కలిగి చామనచాయ రంగులో ఉన్నాడు. తెలుపు రంగు చొక్కా, కాఫీ రంగు లోయర్ ధరించి ఉన్నాడు. చనిపోయిన వ్యక్తి ఆచూకీ తెలియకపోవడంతో గుంటూరు మార్చు రీ లోనే మృతదేహాన్ని ఉంచినట్లు పోలీసులు తెలిపారు. అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9440796234, 08640246033 నంబర్లకు ఫోన్ చేయాల్సిందిగా అచ్చంపేట ఎస్ ఐ కె.రవీంద్ర శనివారం విలేకరులకు తెలిపారు.

కన్నా ను కలిసిన బాబు మోహన్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సినీ హాస్యనటుడు బాబు మోహన్ టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ను శనివారం కలిసారు.గుంటూరు నుండి హైదరాబాద్ వెళుతున్న బాబు మోహన్ కన్నా లక్ష్మీనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసారు. కన్నా బాబు మోహన్ ఆరోగ్య విషయం అడిగి తెలుసు కున్నారు. బాబూ మోహన్ కన్నా లక్ష్మీ నారాయణ. ప్రస్తుత రాజకీయాలు గురించి చర్చించి నట్లు తెలు స్తోంది. హైదరాబాద్ వస్తే ఇంటికి రావాలని కన్నా ను బాబు మోహన్ ఇంటింటికి ఆహ్వానించారు.

కన్నాతో మాట్లాడుతున్న బాబూమోహన్

'పేదల పొట్టకొట్టడమే వైసీపీ సంస్కృతి'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలో నిరుపేదల కడుపు నింపే ఉద్దేశంతో ప్రత్తిపాటి పౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ అ న్నా క్యాంటీన్ ద్వారా శనివారం నా డు 6వ రోజు భోజనానికి అయ్యే ఖ ర్చును యడ్లపాడు మండల అధ్యక్షు లు ముద్దన నాగేశ్వరరావు విరాళంగా ఇచ్చారు. స్థానిక గడియార స్థంభం సెంటర్నందు 400 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నా క్యాంటీన్ల ను నిర్దాక్షిణ్యంగా రద్దు చేశారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపా టి పుల్లారావు మొబైల్ అన్నా క్యాం టీన్ల ద్వారా పేదల కడుపు నింపి టీడీపీ సంస్కృతిని రుజువు చేస్తే, పేదల పొట్టకొట్టడమే వైసీపీ సంస్కృతి అని జగన్ రుజువు చేశారని విమర్శించారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింటు గుంటూరు జిల్లా, గుంటూరు వాస్తవ్యులు జప్తుల్లా ఖాన్ గారి కుమారుడు రహీం ఖాన్ (ఫోన్ నెం. 8686866246), వారి జేజమ్మ గారైన (లేట్) ఖాసిం బీ భర్త (లేట్) ఖాసిం ఖాన్ గారికి గుంటూరు, కొత్త పేట ఏరియా, 6వ వార్డులో 83.9 చ.గ ల ఇంటి స్థలం కలదు. సదరు ఆస్తి యొక్క ఒరిజినల్ దస్తావేజు నెంబర్ 887/1926రు గుంటూరు రిజిస్ట్రార్ ఆఫీసు నందు రిజిష్టర్ కాబడినది. సదరు ఆ ఆస్థి దస్తావేజు మంగళగిరి బస్టాండ్ ఏరియాలో జిరాక్స్ నిమిత్తం ఉపయోగించడం జరిగినది. తదుపరి పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు కలిగిన బ్యాగ్ మంగళగిరి బస్టాండ్ సమీపంలో పోవటం జరిగినది. ఎవరికైన దొరికినచో పై నెంబరుకు గాని, అద్వకేట్ గారికి గాని, మంగళగిరి పట్టణ పోలీసు వారికి గానీ తెలుపగలరు.

ఇట్లు
షేక్ సమీర్, ఎం.ఎ, ఎల్ ఎల్ బి
అద్వకేట్, మంగళగిరి.
ఫోన్ : 9705408810

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు.
1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 26.06.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 314.20 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

మహాకుంభాభి షేక మహోత్సవాల్లో విశాఖ శారదా పీఠాధిపతి

ప్రజాశక్తి-పెదకాకాని

స్థానిక శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో మూడు రోజుల నుండి మహాకుంభాభి షేక మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవాలలో విశాఖ శ్రీ శారదా పీఠాధి పతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వాములు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి పర్యవేక్షణ లోనే మహోత్సవాలు జరిగాయని దేవస్థానం సహాయక కమీషనర్ ఎన్. శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం కుంభాభిషేక మహోత్సవాలలో పొన్నూరు ఎంఎల్‌ఏ కిలారి వేంకట రోశయ్య దంపతులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వ హించారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి , ఎంఎల్ సి డొక్కా మాణిక్య వరప్రసాద్, గుంటూరు కార్పొరేషన్ మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు , దేవాదాయ శాఖ కమిషనర్ రాము సత్యన్నారాయణ, అదనపు కమీషనర్ రామ చంద్రమోహన్,జిల్లా ఉప కమీషనర్ ఈమని చంద్రశేఖరరెడ్డి, ప్రముఖులు ,అధికారులు శారదా పీఠాధిపతులను దర్శించుకున్నారు.

CPC U/ OR21,RULE 66 NOTICE
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జీగారి కోర్టులో
EP 28/2022
in
O.S 170/19

Between:-
కందిమళ్ళ శ్రీనివాసరావు ....DHR
V/s
కొత్తపల్లి. గోపీకృష్ణ ....JDR
To
కొత్తపల్లి గోపీకృష్ణ S/o వీరయ్య
D.No: 15/128, వార్డు నెం. 3,
శ్రీ లక్ష్మీనిలయం, Beside కొండయ్య హాస్టలు,
Near సాయిబాబా దేవస్థానం, గార్డెన్స్ మెయిన్ రోడ్డు రాజేంద్ర నగర్, గుంటూరు,

పై నెంబరు అమలు దావాలోని JDR అయిన మీకు CPC U/OR 21, RULE 66 నోటీసులు ఎన్నిసార్లు పంపినను జారీకానందున, శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము, పై నెంబరు అమలు దావా ది:15-6-23నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు పై కోర్టు నందు ది: 15-6-2023న ఉదయం గం 10:30 ని.లకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

ఇట్లు
కొల్లా నరేంద్రకుమార్
DHR తరుపు న్యాయవాది
పర్చూరు
సెల్ :9440638201

ఒరిజినల్ మార్కుల సర్టిఫికెట్ పోయినవి

పల్నాడుజిల్లా, సత్తెనపల్లి మండలం, కందులవారిపాలెం గ్రామానికి చెందిన చౌట విజయ్‌కుమార్ తండ్రి పి.వి. సత్యనారాయణకు సంబంధించిన 10వ తరగతి ఒరిజినల్ మార్కుల సర్టిఫికెట్ పోయినది. 28-05-2023 తేదీన కందులవారి పాలెం నుండి ఆర్టీసీ బస్సులో గుంటూరు వెళుతుండగా మార్గమధ్యంలో మార్కుల సర్టిఫికెట్ పోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు. స్వయంగా తెచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
చౌట విజయ్‌కుమార్,
తండ్రి : పి.వి.సత్యనారాయణ,
కందులవారిపాలెం,
సత్తెనపల్లి మండలం, గుంటూరుజిల్లా.

NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET
'e'-Procurement-Tender Notice
Tender Notice No. 627/2023/E1, Dt.03-06-2023

1.	Total No. of Works	**4 No's of Works** Nit.No.78A/2022-23 - (8th Call), 148A/2022-23 - (4rd Call), 11A/2023-24 - (3nd Call) and 18A/2023-24-(2nd Call)	**3 No's. of Works** 19A/2023-24 to 21A/2023-24 - 1st Call
2.	Total Estimate Value of Works	**Rs.54,93,000/-**	**Rs.99,75,000/-**
3.	Bid document download starting date	03-06-2023 11:00 PM	03-06-2023 11:00 PM
4.	Bid document download end date	12-06-2023 04.00 PM	19-06-2023 04:00 PM
5.	Last Date & Time for receipt of Bids	12-06-2023 05.00 PM	19-06-2023 05:00 PM
6.	(Nit.No.78A/2022-23- (GGMP-2022-23 - GVWV& VSWS Funds), 148A/2022-23 (DMFT Grant)- 11A/2023-24, 18A/2023-24 to 21A/2023-24 (Municipal General Funds)		

Note : Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No seperate press notification shall be issued. Further details can be seen @ e-Procurement market place at **www.tender.apeprocurement.gov.in**
Sd/- Commissioner, NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET.

మహారాజశ్రీ గౌరవనీయులైన తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.163/2023 ఇన్ ఓ.యస్.నెం.349/2022
బిట్వీన్ :
ఉయ్యూరు రత్నారెడ్డి వగైరాలు ...పిటీషనర్స్/వాదులు
ఎదిరిలు
కుర్రె కృష్ణకుమారి వగైరాలు
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు :
ఆర్2) ఉయ్యూరు రంగారెడ్డి, తండ్రి : లేటు సాంబిరెడ్డి,
ఆర్3) ఉయ్యూరు సంజీవరెడ్డి, తండ్రి : లేటు సాంబిరెడ్డి
2, 3 నివాసం : నిడమర్రు గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా.
ఫైనల్ డిక్రీ పిటీషను నోటీసు

ఈ నెంబరున వాదులు మీమీద పై కోర్టులో శ్రీ కోర్టువారు ది. 10-8-2022న దయ చేయించిన ప్రిలిమినరీ డిక్రీ షెడ్యూలు మీద ఫైనల్ డిక్రీ పాస్ చేయవలసినదిగా కోరుచూ పిటీషను దాఖలు చేసుకొని, మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనకుండా కావాలని కాలయాన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపించుకొనటమైనది. ది.16-6-2023న పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ, హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.
వాయిదా: 16-6-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు
ఆరెమండ రామిరెడ్డి,
వేముల రాజశేఖర్,
అద్వకేట్స్, కొత్తపేట.
తెనాలి - 522 201.
సెల్ : 9440227079

రవాణా రంగం కార్పొరేట్ల హస్తగతం

ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద గల చేయూత ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రెసిడెంట్ సింగర్ శైలేశ్వర రావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కార్యదర్శి ఎం.హరిపోతురాజు మాట్లాడుతూ సంఘం ఆవిర్భవించి 50 సంవత్సరాలు గడిచిపోయాయని, కార్మిక హక్కుల కోసం అనేక రకాల పోరాటాలు చేసి విజయాలు కూడా సాధించామన్నారు. కానీ, నేడు దేశంలో అత్యధిక ఆదాయం సమకూర్తున్న రవాణా రంగాన్ని కార్పొరేట్ల హస్త గతం చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆరాటపడుతున్నాయని విమర్శించారు. ఈ చర్యలను రవాణా రంగం లోని డ్రైవర్లు, క్లీనర్లు, ఓనర్లు పెద్ద ఎత్తున వ్యతిరేకించాలన్నారు. కేరళ ప్రభుత్వం డ్రైవర్లకు,క్లీనర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తే,మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఉన్న చట్టాలను రద్దు చేస్తూ కార్మికుల జీవితాలను హేళన చేస్తోందని మండిపడ్డారు.

మోటార్ వాహనాలు తయారు చేసే కం పెనీలకు పర్మిషన్లు ఇచ్చే ప్రభుత్వాలు, వాహనాలు విక్ర యించిన తర్వాత వాటికి పార్కింగ్ స్థలాలను నిర్ణయించ డంలో విఫలమైందన్నారు. ఆటోలకు పార్కింగ్ స్థలాల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగా కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా భవి ష్యత్తులో కార్మికులంతా ఐక్యంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్నపు రెడ్డి వెంకటేశ్వర్లు, మందా సైదేశ్వర రావు, అశోక్, ఎం శ్రీనివాసరావు, కే ఎం సత్య ప్రసాద్, ఆదినారాయణ, చక్రవర్తి,రాము పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో..

సత్తెనపల్లిలో..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక కళామందిర్ సెంటర్ లోని ఆటో స్టాండ్‌లో పల్నాడు జిల్లా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవిర్భావ జెండాను స్థానిక ఆటో యూనియన్ సహాయ కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా కార్యదర్శి ఎం. హరిపోతు రాజు హాజరయ్యారు. 2019 ట్రాన్స్‌పోర్ట్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ డివిజన్ అధ్యక్షులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు పల్లెపోగు రాజు, ఎస్కే సిద్దు ,సుభాని, కోటయ్య, మస్తాన్, ఎస్కే కరీముల్లా, కంప నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపి కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నరసరావుపేట

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరివారిపాలెంలో రూ.2 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం ఎమ్మెల్యే, ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు కలిసి శంకుస్థాపన చేశారు. బీసీ కమ్యూనిటీ హాల్, సిసి రోడ్డులు, సైడ్ కాల్వలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల,మత ప్రాంత పార్టీలకతీతంగా అర్హులైన అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం. శ్రీనివాసరావు,జడ్పిటిసి పి.చిట్టిబాబు, ఎంపిపి వై.వెంకటప్పారెడ్డి,సర్పంచ్ భవనం నర్సిరెడ్డి,నాయకులు అంజిరెడ్డి, ఇక్కుర్తి సర్పంచ్ రామయ్య, ఉప సర్పంచ్ వై.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ పరికరాలు బహూకరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసుమర్రులో అదే గ్రామానికి చెందిన యార్లగడ్డ దంపతులు వెంకటేశ్వరరావు, కల్పనలు ప్రయోగశాలకు ఉపయోగ పడే వస్తువులను శనివారం బహూకరించారు. ఆ స్కూల్ ప్రయోగశాలకు ఉపయోగపడే అనేక రసాయనిక పదార్థాలు, పరికరాలను ఉచితంగా అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ యాసిన్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ నాయకులు గద్దె హరిబాబు పాల్గొన్నారు

మలేరియా నివారణ మాసోత్సవాలు

ప్రజాశక్తి-రాజుపాలెం

మలేరియా నివారణ మాసోత్సవాలు లో భాగంగా మండలంలోని నెమలిపూరి గ్రామంలో రాజుపాలెం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వెంకట కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో శనివారం అవ గాహన ర్యాలీ, సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమార్ మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలం కనుక దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. దోమలు వల్ల మలేరియా,డెంగీ, బోదకాలు, చికున్‌గున్యా, పిల్లలకు మెదడు వాపు వ్యాధిలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీ దుర్గ,తేజస్విని, ఏ న్ ఎం లు నాగమణి,మేరీ తదితరులు పాల్గొన్నారు.

భూ తెగుళ్ల నివారణకు ట్రైకోడెర్మావిరిడి

- సుడో మోనాస్ బ్యాక్టీరియాతో వచ్చే జబ్బులకు..
- పండ్ల తోటల్లో, పప్పు జాతి, వాణిజ్య పంటలకు వచ్చే తెగుళ్లను నివారిస్తుంది

ప్రజాశక్తి-పెదకూరపాడు



భూమి ద్వారా సంక్రమించే తెగుళ్ళ నివారణకు ట్రైకోడెర్మావిరిడి ఎంతో ఉపయోగపడుతుంది. వేరుకుళ్ళు,నారుమళ్లలో వచ్చే నానుడి తెగులు,ఎండు తెగులు, మొదలు కుళ్లు తెగులుని నివారిస్తుంది. సుడో మోనాస్ బ్యాక్టీరియా ద్వారా వచ్చే జబ్బులకు నివారిస్తుంది ముఖ్యంగా విల్టు తెగులుకు ఉపయోగపడుతుంది. మండలంలో గత రెండేళ్లుగా వేరుకుళ్ళు పంటలకు ఆశిస్తుంది. పండ్ల తోటలలో, పప్పు జాతి పంటల్లో, వాణిజ్య పంట లైన పత్తి మిరప పసుపుకు వచ్చే తెగుళ్ళను నివారిస్తుంది. ఈ మందులు నిదా నంగా పని చేస్తున్నాయి. దీంతో ప్రైవేట్ కం పెనీలు రసాయన మందులు వాడకానికి సిఫారసు చేస్తున్నారు. దీంతో ఖర్చు పెరుగుతుంది. పర్యావరణం కలుషితం కావడం పూర్తి స్థాయిలో నివారణ కాని పరి స్థితి ఉంది. లభ్యత కూడా తక్కువగా ఉండ టం, అవగాహన లేకపోవడం, ప్రైవేటు కంపెనీలు తయారు చేసే వాటిపై నాణ్యత పై అనుమానాలు రైతులు వ్యక్తం చేసు_్తన్నారు. అధిక రసాయనాలు వాడటం వల్ల చీడ పీడలు తట్టుకొని మార్కెట్లో దొరికే మందులు పనిచేయని పరిస్థితి ఉంది. కొత్త కొత్త జబ్బులు మొక్కలకు ఆశిస్తున్నాయి. దీని ద్వారా 30 నుంచి 35 శాతం వరకు పంటలో దిగుబడులు తగ్గుతున్నాయి. గుంటూరు దగ్గర లాం లో అమరావతి వద్ద వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో తక్కువ ధరకు అందుబాటులో ఉన్నాయి.



వాడకం పెరిగింది

వ్యవసాయ శాఖ అధికారి శాంతి

ట్రైకోడెర్మా విరిడి, సుడోమనాస్ వాడ కం ఇటీవల కాలంలో పెరిగిందని పెద కూరపాడు మండల వ్యవసాయ శాఖ అధి కారి శాంతి అన్నారు. ఖరీఫ్ సమాయత్తం పేరుతో జరిపిన గ్రామసభల్లో వీటిపై అవ గాహన కల్పిస్తున్నామన్నారు. వీటిని వాడు కోవడం వల్ల పంటలకు మేలు జరుగు తుందన్నారు.

రైతులకు అవగాహన లేదు

రైతులకు ట్రైకోడెర్మా విరిడి సుడో మనాస్‌పై అవగాహన లేదని, సమస్య వచ్చినప్పుడు మాత్రమే రకరకాల మందుల, సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతోందని పెదకూరపాడుకు చెందిన రైతు సాంబశివరావు అన్నారు. రైతులకు అందుబాటులో ఉంటే తప్పనిసరిగా వాడుకుంటారన్నారు. వాటిపై ఆర్‌బికె ద్వారా శిక్షణ ఇస్తే బాగుంటుందన్నారు.

ముగిసిన సమ్మర్ క్యాంపు

ప్రజాశక్తి-యడ్లపాడు

యడ్లపాడు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నెల రోజులు పాటు జరిగిన సమ్మర్ క్యాంపు ముగిసింది. ముగింపు సమావేశానికి గణిత ఉపాధ్యాయుడు కల్లూరి వాసు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ చెరు కూరు సృజన మాట్లా డారు. పిఆర్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు నూతలపాటి కాళిదాసు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్ష ణతో ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. మండల స్థాయి పదవ తరగతి ఫలి తాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి ఆకాష్ బెహరాన్‌కు రూ.5,000 నగదు బహుమతి ప్రదానోత్సవం చేశారు. దీంతోపాటు ఆయా సబ్జెక్టుల్లో ప్రథమ, ద్వితీయ స్థానం వచ్చిన విద్యార్థులకు, ఆటలపోట్లీఓ గెలుపొందిన విద్యార్థులకు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. యడ్లపాడు అభివృద్ధి కమిటీ సభ్యులు కె. బ్రహ్మం, ఉపాధ్యాయులు షేక్ మీరావలి, విజయ్, నాగరాజు, రామకృష్ణ,రమాదేవి, గ్రామ పెద్దలు ఎం.సుబ్బారావు, కె.కోటేశ్వర రావు, పి. హనుమంతరావు పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలపై చర్యలు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-తాడేపల్లి

శనివారం ప్రజాశక్తి జిల్లా పేజీలో వచ్చిన విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు వార్తా కథనంపై ఎన్విరాన్‌మెంట్ సూపరింటెండెంట్ అధికారి ఎన్.అన్నపూర్ణ స్పందించారు. 16.5.2020 నుంచి 2.6.2023 వరకు మంగళగిరి పరిధిలో 23 గంజాయి కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. 26 మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. 56.400 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా గంజాయి కేసులో పట్టుబడిన 15 మందిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. వారిపై హిస్టరీ షీట్స్ తెరవడంతో పాటు లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం పంపిచామన్నారు. నాటుసారి, గంజాయి, మత్తు పదార్థాలు, జూదం, ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యం వినియోగంపై ఫిర్యాదుల స్వీకరణ కోసం ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 14500ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గుంటూరు పట్టణం, రూరల్ గ్రామాల్లో ఉన్నత పాఠశాలలు, కళాశాలల వద్ద మత్తు పదార్థాలు వీడాలని పోస్టర్లు అంటించినట్లు చెప్పారు. తాడేపల్లిలో గంజాయి విక్రయాల ప్రాంతాలపై దాడులు నిర్వహించి నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న వై .నేతాజీ

8న గుంటూరుకు సిఐటియు రాష్ట్ర జాతా

జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల్లో పర్యటన

రెండు జాతాలను జయద్రం చేయాలని విస్తృత సమావేశం

ప్రజాశక్తి - తెనాలి

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఈనెల 8 వరకూ నిర్వహించే రాష్ట్ర ప్రచార జాతాలను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి వై.నేతాజీ పిలుపునిచ్చారు. స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేతాజి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరిస్తామని ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో చేపట్టిన ప్రచారజాతాలను కార్మికులు సమిష్టిగా విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్‌వలి, ప్రధానకార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఎం.పద్మ, కె.సుశీల, ఎం.నాగరాజు, ఎం.పద్మావతి, మరియమ్మ, జయలక్ష్మి, సరళ, సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బిజెపి పాలనలో పెరిగిన కార్పొరేట్ దోపిడీ

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న సిపిఎం నేత సిహెచ్ బాబురావు, వేదికపైన పాశం రామారావు, ఈమని అప్పారావు

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో కార్పొరేట్ సంస్థల దోపిడీ పెరిగిపోయిందని, నిత్యజీవితావసర సరుకుల ధరల పెరుగుదల, ప్రజల జీవితాలను దుర్భరం చేసిందని సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయంలో కార్యకర్తలకు రెండ్రోజుల శిక్షణా తరగతులు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు ప్రిన్సిపల్‌గా నిర్వహించారు. సిపిఎం గుంటరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తరగతుల సందర్భ ంగా బాబు రావు మాట్లాడుతూ మోడీ అధి కారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీక రణ చేస్తూ, కారుచౌకగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని, కార్మిక చట్టాలలో మార్పులు చేసి, పెట్టుబడిదా రులకు అనుకూలంగా వ్యవహరి స్తున్నారని విమర్శించారు. నూతన వ్యవసాయ చట్టాలను తెచ్చి వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తుందన్నారు. మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని, దేశంలోని ప్రాంతీయ పార్టీలు కూడా బి.జె.పి ఆర్థిక విధానాలనే అమలు జరుపుతున్నాయన్నారు. ఈ విధానాలకు ప్రజలంతా ఐక్యంగా త్రిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ స్థితిలో వామపక్ష, ప్రజాతంత్ర లౌకిక శక్తులను కూడగట్టి బి.జె.పి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయని, నిత్యజీవితావసర సరుకుల ధరలు ఆకాశన్నంటు తున్నా యన్నారు. ఈ విధానాల ఫలితంగా దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడు తుందని, ధరలు పెరుగతున్నా యన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీ కరిస్తున్నాయి. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టాలన్నారు .సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో టి.డి.పి, వై.సి.పి, జనసేన పార్టీలు బి.జె.పి విధానాలను సమర్థిస్తున్నాయని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, వెనకబడిన ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించకుండా కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజి, కె.నళినీకాంత్, ఎమ్.రవి, యస్.చెంగయ్య, జిల్లా నాయకులు బి.కొటేశ్వరి, ఎల్.అరుణ తదితరులు పాల్గొన్నారని రామారావు తెలిపారు.

బ్రిజ్‌భూషణ్‌ను కఠినంగా శిక్షించాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

నిరసన ప్రదర్శన చేస్తున్న అంగన్‌వాడీలు, ఇతర కార్మికులు

మహిళా క్రీడాకారులను లైంగిక వేధింపులకు గురి చేసిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సింగ్‌ను పదవిలో నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) నగర నాయకులు టి.రాధ డిమాండ్ చేశారు. రెజ్లర్ల ఆందోళనకు శనివారం స్థానిక నెహ్రూ నగర్‌లో సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి ఎన్నో పతకాలు, పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిన మహిళా రెజ్లర్ల ఆందోళన పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరి ఏమాత్రం సరికాదన్నారు. కాలయాపన చేయకుండా తక్షణమే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి జి.శంకరరావు మాట్లాడుతూ నెలరోజులకుపైగా రెజ్లర్లు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం మొద్దునిద్ర పోతుందని విమర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

4న కాజలో ఏరువాక ఉత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కాజలో ఏరువాక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించు కుని ఈనెల 4వతేదీన రత్నగర్భ గణపతి ఆలయం వద్ద ఏరువాక ఉత్సవం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ బాధ్యులు సింహాద్రి వెంకట్రామి రెడ్డి, కుక్కల కోటేశ్వరరావు, చెన్నం శ్రీనివాసరావు, బొమ్ము పిచ్చిరెడ్డి ఆదివారం తెలిపారు. ప్రతియేటా జ్యేష్ట పౌర్ణమి రోజున రైతులు అరకలు కట్టి గ్రామ నడిబొడ్డున గల గణపతి ఆలయం వద్దకు చేరుకుని పూజలు జరపడం పూర్వం నుంచి ఆనవాయితీ గా వస్తోంది. పెదకాపులు ఉత్సవాన్ని జరిపిస్తారు. పూజ అనంతరం ఆలయ నలువైపుల గల స్థంభాలపై నిలబడి భక్తులకు ఉండ్రాళ్లను పెదకాపులు స్వహస్తాలతో పంచిపెడతారు. ఏరువాక ఉత్సవంలో రైతులు, ప్రజలు ఆనందోత్సహాలతో పాల్గొనాలని పెదకాపులు కోరారు.ఏరువాక సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

శ్మశానంలో శవదహన డ్రిల్స్ మాయం

ప్రజాశక్తి-తాడేపల్లి

దొంగలు శ్మశానాన్ని కూడా వదలడంలేదు. పెనుమాక హిందూ శ్మశానవాటికలో ఇనుప డ్రిల్స్ దొంగలు ఎత్తుకు పోయారు. వీటి విలువ రూ.1.30 లక్షలు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. మృతదేహం ఖననం చేసే దగ్గర ఏర్పాటు చేసిన ఈ డ్రిల్స్ గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లడంతో స్థానికంగా సంచలనం కలిగించింది. శ్మశానంలోని డ్రిల్స్‌ను కూడా వదలని ఈ దొంగలు స్థానికులే అయ్యి ఉంటారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పాత ఇనుప సామాను కొనుగోలు చేసే షాపులు ఉన్నాయి. గ్రామంలో దొంగిలించిన విద్యుత్ మోటార్లు సహా వివిధ రకాల దొంగిలించిన వస్తువులను అక్కడే అమ్ముతుంటారు. గతంలో అనేక మార్లు పొలాల మీద విద్యుత్ మోటార్లు దొంగతనానికి గురైనప్పుడు స్థానికంగా ఇనుప సామన్లు కొనుగోలు చేసే షాపుల్లోనే దొరికాయి. ఇది స్థానిక దొంగల పనే అయ్యి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. పొలాల్లో మోటార్ల దగ్గర నుంచి గ్రామ సచివాలయంలో కెమెరాలు, గుళ్లల్లో దొంగతనాలు నిత్యం జరుగుతున్నాయి. విఐపిలు, వివిఐపిలు తిరిగే ఈ మార్గంలో జరుగుతున్న దొంగతనాలు తాడేపల్లి పోలీసులకు సవాల్‌గా మారాయి. గడిచిన నెల రోజుల వ్యవధిలోనే వివిధ గ్రామాల్లో 30 మోటార్లు దొంగతనానికి గురయ్యాయి. తాడేపల్లి పోలీస్‌స్టేషనలో తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో ఈ దొంగతనాలు జరుగుతున్నాయని అనుమానిస్తున్నారు. చివరకు శ్మశానంలో కూడా మృతదేహాలను ఖననం చేసే దగ్గర ఏర్పాటు చేసిన గ్రిల్స్ దొంగిలించడం మందు బాబులు, గంజాయి బ్యాచ్ పని అయ్యి ఉంటుందని అనుమానాలున్నాయి. దీనిపై స్థానికులు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు

ఏఎన్ఎస్ ఫార్మసీ ఆధ్వర్యంలో సైకిల్ డే

ప్రజాశక్తి-తెనాలి:

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ బై సైకిల్ డే నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు కళాశాల నుంచి బుర్రిపాలెం వరకూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ సైకిల్ మనిషి శారీరక వ్యాయామానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. పైగా పర్యావరణ రహిత వాహనమన్నారు. పెట్రోల్, డీజిల్ వంటి పలు రకాల ఇంధనాలతో నడిచే వాహనాల వినియోగం బాగా పెరిగిపోయి ందని, తద్వారా వాతావరణం కాలుష్యమౌతుందన్నారు. కనీస దూరానికి, పట్టణ పరిసర ప్రాంతాల్లో అవసరాలకైనా సైకిల్ ఉపయోగించి, పర్యావరణ పరిరక్షణకు, శారీరక వ్యాయామానికి యువకులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కల్యాణ చక్రవర్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.లక్ష్మి దుర్గ, ఎ.సోనిప్రియాంక పాల్గొన్నారు.

లోకేష్‌పై దాడి.. ప్రభుత్వ భద్రతా వైఫల్యమే

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యుగళం పాదయాత్రకు రాష్ట్ర ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్న నేపథ్యంలో వైసిపి నాయకులకు, కార్యకర్తలకు జీర్ణించుకోలేక, ప్రొద్దుటూరు పట్టణంలో పోలీసుల సహకారంతో పాదయాత్రలో కోడిగుడ్లతో దాడి చేశారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 113 రోజులుగా జరుగుతున్న యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి జీర్ణించుకోలేని సిఎం, వైసిపి నాయకులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ భద్రతా వైఫల్యమని, పోలీసుల సమక్షంలోనే ఈ దాడి జరిగిందన్నారు. కవ్వింపు చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని మన్నవ మోహనకృష్ణ హెచ్చరించారు. పోలీసులు అధికార పక్షానికి ఊడిగంచేస్తూ కవ్వింపు చర్యలను ప్రోత్సహిస్తున్నారని, కోడిగుడ్లతో దాడికి పాల్పడిన అల్లరిమూకలపై, ఎమ్మెల్యేపై వెంటనే పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమానికి హాజరైన మేకతోటి సుచరిత తదితరుల

తేజ టౌన్‌షిప్ ఆధ్వర్యంలో షిర్డి సాయినాధ్ మందిరం

ప్రజాశక్తి-గుంటూరు

పెదపలకలూరులోని న్యూ ఎల్ఐసి కాలనీ, తేట టౌన్‌షిప్‌లో ప్రముఖ బిల్డర్ బి.వి.సుబ్బారెడ్డిచే శ్రీ షిర్డిసాయి సాయినాధ్ మందిరం నిర్మించారు. గత మూడురోజులుగా హోమాలు, పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం ఈ కార్యక్రమానికి మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత, పెదపలకలూరు కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, తేజ టౌన్‌షిప్ అసోసియేట్ ప్రెసిడెంట్ పూర్ణయ్య, సెక్రెటరీ ప్రభుదాసు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చింతల తండా అభివృద్ధికి చర్యలు

తండా ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

పల్నాడు జిల్లాలో ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి అందిస్తున్న సహకారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివ శంకర్ అన్నారు. మాచర్ల నియోజకవర్గంలోని చింతల తండా ప్రాంతాన్ని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ తో కలిసి శనివారం ఆయన పర్యటించారు. స్థానికులతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సహకారంతో చింతల తండా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాల సమయంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన రమావత్ సైదా నాయక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సమావేశంలో వారు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. మాచర్ల మండలంలోని నాగులవరంలోని పెద అనుపు చెంచు కాలనీకి చెందిన ఆశా కార్యకర్త రమా వత్ నీలావతి అనే మహిళను అదే ప్రాంతానికి చెందిన వ్యక్తి ఇటీవల హత్యకు గురైన బాధిత మహిళ కుటుంబానికి రెండు ఎకరాల వ్యవసాయ భూమి, 03 సెంట్ల ఇంటి స్థలం డీకే పట్టాను, మాచర్ల పట్టణంలో ఉండేలా నివాస స్థలాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఇటీవల జరిగిన మహిళ హత్య కేసులో అనేక అంశాలు వెలుగు చూడడం, ఈ ప్రాంత వ్యక్తులే దురాగతానికి పాల్పడడం బాధాకరమన్నారు. గతంలో తాను ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న సమ యంలో గిరిజన ప్రజలతో మమేకమై పనిచేసిన విష యాన్ని గుర్తుచేసుకున్నారు. నేటి ఆధునిక సమాజంలో సాంకేతిక వ్యవస్థ నూతన పోకడలు కారణంగా, కొన్ని ప్రాంతాల్లో చిన్నతనం నుంచే పిల్లలు సెల్‌ఫోన్ల విని యోగంపై మోజు పెంచుకొని, తప్పుడు మార్గంలో పయ నిస్తున్నారని, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన పరి స్థితి ఏర్పడిందన్నారు. చట్టాలపై అవగాహన, విద్యపై ప్రేరణ, అభివృద్ధిపై ఆచరణ, సమాజంపై సత్ప్రవర్తన కలిగి జీవించాలని సూచించారు. సమాజంపై పూర్తి స్థాయి అవగాహన పెంచుకొని, ప్రతి వ్యక్తి విద్యకు తగిన ప్రాధాన్యత ఇచ్చి, ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆదర్శవంతంగా జీవించాలనేదే అభిమతమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని గిరిజనులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వడిత్య శంకర్ నాయక్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా లాంటి వెనుకబడిన ప్రాంతంలో గిరిజన తండాలలో ప్రజ లు ఎక్కువగా నివసిస్తున్నారని, విద్య, వెనుకబాటు తనం కారణంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నా రన్నారు. పేదరికం నుంచి ఉన్నత విద్యకు చేరుకొని ఐ.ఏ.ఎస్ గా పల్నాడు జిల్లాకు సేవలు అందిస్తున్న శివ శంకర్ అణ గారిన వర్గాల ప్రజలకు ఆదర్శనీయమన్నారు. జిల్లాలో అతి పెద్ద చింతల తండాలో గిరిజనులు ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రస్తావించి, వీలైనంత త్వరగా గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు. ప్రధానంగా తాగునీరు, రహదారులు, మురుగు నీటి కాలువల ఏర్పాటు, పలు సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. అనంతరం చింతల తండా గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఉద్యోగులతో వారి విధులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ విధుల్లో ఎవరు అల క్ష్యం వహించినా చర్యలు తప్పవని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి వరలక్ష్మి,గురజాల రెవెన్యూ అధికారి అద్దయ్య,మాచర్ల తహశీల్దార్ రవికుమార్ ఎంఈఓ వేముల నాగయ్య, సర్పంచ్ శ్రీను నాయక్ పాల్గొన్నారు.

రీసర్వే వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

రీసర్వే వేగవంతం చేయాలని సత్తెనపల్లి ఆర్డీవో రాజ కుమారి అన్నారు.శనివారం పెదకూరపాడు మండలంలోని తాళ్లూరులో జరుగుతున్న భూముల రీసర్వేను ఎమ్మార్వో క్షమారాణితో కలిసి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఉదయం 6 గంటలకు ప్రారంభించి 10 గంటలకు సర్వేపూర్తిచేసే విధంగా సిబ్బంది ఉండాలన్నారు. జగనన్న కాలనీలో రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యం కల్పించినా ఎందుకు ఒక్క ఇల్లు కూడా నిర్మాణం కాలేదని కార్యదర్శిని అడిగారు.మొదటి విడత ఎస్సీ కాలనీ నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు.విఆర్‌వో ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సర్వేయర్ కోమలి పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్నారు: టిడిపి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఒకొక్క ట్రాక్టరుకు మూడు వేల రూపాయలు ఇచ్చి, డీజిల్ ట్యాంక్ ఫుల్ చేయించి, పాత ట్రాక్టర్లను ప్రద ర్శనలో పెట్టి రైతులను పూర్తి స్థాయిలో మోసం చేయడమేనా రైతు సంక్షేమంటే అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి జగన్‌ని ప్రశ్నించారు. శనివారం స్థానిక పండరీపురంలోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి రైతు సంక్షేమం పేరిట గుంటూరులో సభ నిర్వహించి చాలా గొప్పగా చెప్పుకోవడంపై విమర్శలు గుప్పించారు. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్ల పాటు రైతులను ఎటువంటి మేలు చేయకుండా ఉన్నణంగా రైతులపై ఇంత ప్రేమ ఏమిటని ఆయన ప్రశ్నించారు.

మండల వ్యవసాయ శాఖాధికారిగా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-అచ్చంపేట

అచ్చంపేట మండలం వ్యవసాయ శాఖాధికారిగా పొత్తూరి వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం నుండి బదిలీపై అచ్చంపేటకు ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలే కరులతో మాట్లాడుతూ రైతులందరూ భూసార పరీక్షలు చేయించాలని సూచించారు. విత్తనాల కొనుగోలులో షాపు నందు రసీదు రైతు తప్పనిసరిగా తీసుకోవాలని, సమస్యలు ఏమైనా ఉంటే రైతులు నేరుగా కలవొచ్చని చెప్పారు. ఇక్కడ వ్యవసాయ అధికారిగా పని చేస్తున్న సుగుణ బేగం నూజెండ్ల మండలం బదిలీపై వెళ్లారు

మృతురాలి కుటుంబానికి టిడిపి సాయం

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన గంగినేని లక్ష్మీ నారా యణ కోడలు శనివారం మర ణించింది. ఈ విషయం తెలుసుకున్న. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ రూ.10, 000 ఆర్థిక సహాయాన్ని టిడిపి మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్,బెల్లంకొండ రాజగోపాలరావు, వడ్లమూడి అప్పారావు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు రూ. 5,90,000ను లబ్ధిదారులకు శనివారం అందజేశారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఆపదలో వున్నవారికి ఆపన్న హస్తం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ అందరికి ఉపయోగ పడుతుందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో పెదకూరపాడు మండలం కంభంపాడుకు చెందిన పైడాల శ్రీనివాసరావు కు మంజూరైన రూ. 1.20 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనారోగ్యంతో బాధపడే వారు, వైద్యానికి ఖర్చు పెట్టే స్థోమత లేని వారు సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధిని ఆశ్రయించవచ్చని ఎమ్మెల్యే చెప్పారు.

ప్రజాశక్తి-నరసరావుపేట

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహ నిధి ద్వారా మంజురైన రూ.24.63 లక్షల ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం అందజేశారు. పార్టీ కార్యాలయంలో 26మంది లబ్ధిదారులు ఈ చెక్కులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు గురైన పేదలను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ఎవరైనా చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మాచర్ల రూరల్ ఎస్సై రాజ శేఖర్ తెలిపారు. ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం రాయవరం జంక్షన్లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వ హించారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడిపే వారి బైకులను స్వాధీనపరచు కొని కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ గత నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ 19 కేసులు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పబ్లిక్ కు ఇబ్బంది కలిగించే వారిపై 36 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో మద్యం తాగే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్సై రాజశేఖర్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కారెంపూడి

వైసిపి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకష్ణారెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రమైన కారెంపూడి లో ఏడవ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశానికి ఆదర్శంగా సీఎం జగన్మోహన్ రెడ్డి తీర్చిదిద్దారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారద శ్రీనివాస్ రెడ్డి,జడ్పిటిసి షేక్ షఫీ, ఎక్స్సోర్ట్ చైర్మన్ షేక్ అక్బర్ జానీ భాష సర్పంచ్ ప్రమీల భాయ్ తేజ నాయక్ మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి,బొమ్మిన అల్లయ్య,కొమ్ము చంద్రశేఖర్,కొత్త బ్రహ్మేశ్వర రావు, అంతరగడ్డ ఏసోబు,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-అమరావతి

తాడికొండ220 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్తు మరమ్మత్తుల కారణంగా ఆదివారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ అశోక్ కుమార్ తెలిపారు.ఈ అసౌకర్యానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారికి కౌన్సిలింగ్

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో బహిరంగ ప్రదేశాలలో కూర్చొని మద్యం తాగే వారిని గుర్తించి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు రూరల్ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

రేపటి నుంచి అతిసార నియంత్రణపై అవగాహన

- డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు

వైద్య, ఆరోగ్య శాఖ కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలో 'ఉదత అతిసార నియంత్రణ పక్షోత్సవాన్ని ఈనెల 5వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యాధినిరోధక టీకా అధికారి డాక్టర్ కె.వి.సుబ్బరాజు, డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు తెలిపారు. అతిసారి నియంత్రణ పక్షోత్సవం నిర్వహణపై సంబంధిత సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్ల విరోచనాల వలన ఐదు సంవత్సరాలలోపు పిల్లలు మరణాలకు గురవుతున్నందువలన ఈ మరణాలను నిరోధించటానికి నీళ్ల విరోచనాలు సంక్రమించకుండా, పరిసరాల పరిశుభ్రత, భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవటం, వ్యాధి సోకిన తర్వాత ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశములపై తల్లిదండ్రులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీళ్ల విరోచనాలు అవుతున్నప్పుడు ఇంటిలో లభించే సాధారణ పదార్థాలు తల్లిపాలు, నిమ్మరసం, గంజి, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, పప్పుతేట, షర్బత్ తీసుకొనడంతో పాటు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు అంగన్వాడీ కేంద్రాల్లోనూ ఉచితముగా లభించే జింక్ ఔషధాన్ని ఇవ్వటం ద్వారా రోగ నిరోధక శక్తి, జీర్ణశక్తి, పెంపొందించి తద్వారా నీళ్ల విరోచనాల ద్వారా మరణాలు సంక్రమించకుండా కాపాడే ఈ పక్షోత్సవాల్లో తల్లిదండ్రులు, వయోజనులు, యువకులు స్వచ్ఛంద సేవా సంస్థలు, స్వయం సహాయక సంఘాల వారు, స్థానిక సంస్థలు, స్థానిక నాయకులందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ అంశంపై అదనపు సమాచారం కోసం డాక్టర్ కెవి సుబ్బరాజు (9848686364)ను సంప్రదించాలన్నారు.

సబ్సిడీపై పచ్చి రొట్ట ఎరువులు

ప్రజాశక్తి-దుగ్గిరాల

50 శాతం సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువులు ఇస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పి శిరీష తెలిపారు. జనుము, జీలుగా ,పిల్లి పెసర విత్తనాలు ప్రతి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాలలో సిద్ధంగా ఉన్నాయి అన్నారు. జనుము కేజీ 42 రూపాయలు జీలుగా 39.50 పైసలు పిల్లి పెసర 48 .52 అందిస్తున్నామన్నారు. రైతులు ఆధార్ పాస్బుక్ జిరాక్సతో రైతు భరోసా కేంద్రాలకు సంప్రదించాలన్నారు.

నేడు అవగాహన ఆధ్వర్యంలో ఆరోగ్యసభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్య సభలో భాగంగా ఆదివారం హోమియో, ఆక్యుపంక్చర్ వైద్య విధానాలపై సభ ఏర్పాటు చేసినట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు అరండల్‌పేట 15/1లోని కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహిస్తున్న సభలో హోమియో, ఆక్యుపంక్చర్ వైద్య నిపుణులు డాక్టర్ పి.మధు ప్రదాన వక్తగా పాల్గొంటారని, తెలిపారు. కావున ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

యోబు కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తెనాలి

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దైవ సేవకుని కుటుంబానికి బాప్టిస్టు ఫీల్డు తరఫున ఆర్థిక సాయం అందించారు. పట్టణంలోని చినరావూరు బాప్టిస్టు చర్చి సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ కోడూరి యోబు గతనెల 30న మృతి చెందారు. ఆయన సంస్మరణ సభ శనివారం సుల్తానాబాద్‌లోని స్వగృహంలో నిర్వహించారు. దైవసేవకులు కె.జయన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలుగు బాప్టిస్టు ఫీల్డు ప్రతినిధులు సౌపాటి అయ్యన్న, రెవరెండ్ పి.సునీల్‌కుమార్ చేతుల మీదుగా యోబు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఫీల్డు తరఫున కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో రెవరెండ్ కె.బాబురావు, రెవరెండ్ పి.చిట్టిబాబు, సౌపాటి రాజేందర్, ఎం.నిరంజన్‌పాల్, పలువురు సంఘస్తులు పాల్గొన్నారు.

వార్షిక నివేదికను ఆవిష్కరిస్తున్న రాజ్ కుమార్ బోనం,విశ్వనాథన్ తదితరులు

విఐటిలో ప్రపంచ స్థాయిలో విద్యా బోధన

విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు అవార్డులు

అందజేసిన రాజ్ కుమార్ బోనం

ఘనంగా విఐటి విశ్వ విద్యాలయం దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ హెచ్ఆర్ హెడ్ రాజ్ కుమార్ బోనం హాజరయ్యారు. విశ్వవిద్యాలయ వార్షిక నివేదికను ఆయన ఆవిష్కరించారు. తదుపరి మహాత్మాగాంధీ అకాడమిక్ బ్లాక్ లోని మేకర్స్ స్పేస్,ఇంజనీరింగ్ క్లీనిక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ బోనం మాట్లాడుతూ బాష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలకు విఐటి -ఎపి తో సుదీర్ఘ అనుబంధం ఉందని, ఈ అనుబంధాన్ని ఎక్కువ కాలం కొనసాగించాలను కుంటున్నట్లు తెలిపారు. 2017లో ప్రారంభించినప్పటి నుండి విఐటి విశ్వవిద్యాలయం తన ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి నందుకు ఆయన అభినందిం చారు. ఆటోమోటివ్ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలియజేశారు. విఐటి విశ్వ విద్యాలయం విద్యకు సంబం ధించిన విశిష్టమైన కాన్సెప్ట్‌ను డిజైన్ యువర్ ఓన్ డిగ్రీని అభినందిస్తూ, విద్యార్థులు ఈ కాన్సెప్ట్ ద్వారా రెగ్యులర్ స్ట్రీమ్ కాకుండా ఏదైనా ఒక స్పెషలైజేషన్‌ని ఎంచుకోవడానికి వీలు కలుగుతుందని తెలిపారు. పూర్తి ఫ్లెక్సిబుల్ క్రెడిట్ సిస్టమ్ ద్వారా విద్యార్థులు వారి స్వంత సెమిస్టర్ ప్లాన్‌ను చేసుకొని కోర్సులను ఎంపిక చేసుకోవడానికి దోహదపడుతుందని వివరించారు. విఐటి వ్యవస్థాపకుడు, ఛాన్సలర్ డాక్టర్ జి విశ్వనాథన్ మాట్లాడుతూ విఐటి నాలుగు క్యాంపస్‌లలో దాదాపు 80 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, అత్యుత్త మ విద్యా విధానాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను అందింస్తున్నామని విద్యార్థులు సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా 171 అకాడెమిక్ అవార్డులు,12 ఎండోమెంట్ అవార్డులు,142 అధ్యాపక అవార్డులు, 24 సిబ్బంది అవార్డులు, 110 రీసెర్చ్ స్కాలర్స్ అవార్డులు సాధించిన విద్యార్థులు, అధ్యాపకలు, సిబ్బందిని ప్రశంసించారు. 5 సంవత్సరాల సర్వీస్‌ను పూర్తిచేసిన 32 మంది అధ్యాపకులు,17 మంది సిబ్బందిని సత్కరించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ వి కోటా రెడ్డి విశ్వవిద్యాలయ వార్షిక నివేదికను, ప్రగతిని వివరించారు.

పుస్తక పఠనంలో విద్యార్థులు

విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

విద్యార్థులు ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించడం అలవరుచుకోవాలని తుళ్లూరు శాఖా గ్రంథాలయాధికారి టి గిరిధర్ కుమార్ చెప్పారు. వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహణలో భాగంగా శనివారం గ్రంథాలయంలో విద్యార్థులకు చదివించడం, చెప్పించడం, వివిధ రకాల బొమ్మలు వేయడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరాస్వామి విద్యార్థులు చేత క్యారమ్స్,సెస్ పోటీలు,స్పోకెన్ ఇంగ్లీషు గురించి బోధించారు.

పెదనందిపాడు : గ్రంథాలయ పుస్తక పఠనంతో మేధో సంపత్తి పెరుగుతుందని ఉపాధ్యాయులు గేరా మోహనరావు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా, గ్రంథాలయాల ప్రాధాన్యతను మరవకూడదని ఆయన తెలిపారు. పెదనందిపాడు లైబ్రరీలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

స్వర్ణకారులకు వృత్తి పరికరాలు అందజేత

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో శనివారం షరాఫ్ బజార్లో గల సొసైటీ కార్యాలయంలో 15 మంది స్వర్ణకారులకు వత్తి పరికరాలను అందజేశారు. టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే ఆదరణ పథకాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతునేని శ్రీనివాసరావు, టి జానకి దేవి, గోడ దుర్గారావు, సొసైటీ అధ్యక్షులు జి నాగరాజు, గాజుల శ్రీనివాసరావు, దామర్ల సతీష్, దామర్ల మోహన్, కాండ్రు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణమే నదుల గమనానికి మూలకారణం

అంతర్జాతీయ జియో మార్ఫలజిస్టు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సునీత్ కుమార్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

నదుల ప్రవాహ వేగం, గతి, సుస్థిరత అనేవి ప్రధానంగా పర్యావరణం మీదే ఆధారపడి ఉంటాయని అంతర్జాతీయ జియో మార్ఫాలజిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సునీత్‌కుమార్ దే అన్నారు. శనివారం కెఎల్ విశ్వవిద్యాలయంలోని బిఎ ఐఎఎస్ విభాగం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల అంతర్జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పర్యావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల గురించి వివరించారు. పర్యావరణం కలుషితం కాకుండా ఉంటే జీవ నదులలో జలం నిర్మలంగా ఉండి, ఒక స్థిరమైన ప్రవాహ గతి వుంటుందన్నారు. విషతుల్య పదార్థాలు నదీజలాలలో కలవటం వలన నదులు కాలుష్య దుర్గంధాలై ప్రవాహ గతిని మార్చుకుంటూ ఒడిదుడుకులకు లోనవుతున్నాయన్నారు. పశ్చిమ బెంగాలు లోని బలసాని నది ప్రవాహ గతి సుస్థిరత, పర్యావరణ ప్రభావాలు అనే అంశంపై ఆయన కీలకోపన్యాసం చేసారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి కె.ఎల్ వర్సిటి పర్యావరణం, పచ్చదనానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. నీటి యాజమాన్య పద్దతులు, ఎనర్జిమేనేజ్మెంట్, ఎన్విరాన్మెంట్, ఆరోగ్య అంశాలలో వివిధ రాష్ట్ర , కేంద్ర, సంస్థలు ఇచ్చిన అవార్డులే దీనికి నిలువెత్తు నిదర్శనమన్నారు. మూడు రోజుల పాటు ఆన్లైను లో వివిధ దేశాలకు చెందిన సుమారు వంద మంది పర్యావరణ పరిశోధకులు, శాస్త్రవేత్తలు వివిధ అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వైస్ చాన్సులర్ డాక్టర్ ఏ.వి.ఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎం హెచ్ ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఆర్ట్స్ విభాగాధిపతి డా.కె.ఎస్.వెంకటేశ్వరకుమార్ , ఉపవిభాగాధిపతి డాక్టర్ కె. అనిల్ కుమార్, సదస్సు కన్వీనర్ డాక్టర్ అభిజిత్ సంత్రా పాల్గొన్నారు.

కేక్‌కటింగ్, అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ మంత్రులు ఆలపాటి, నక్కా

సేవా కార్యక్రమాలు అభినందనీయం : ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలి

సామాజిక సేవా దృక్పథంతో చేసే కార్యక్రమాలు అభినందనీయమని మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక గెయిటీ థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో శనివారం గోవాడ అజయ్‌చంద్ ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. తొలుత అజయ్‌చంద్ జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే అజయ్‌చంద్, తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పేదలకు అన్నదానం చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కె.అరుణ్‌కుమార్, విజయ్, వి.సుమన్, ఎస్.సాయి, పి.సాయికృష్ణ, జి.రమేష్, పి.రమ్య తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి -మేడికొండూరు

సంపూర్ణ ఆరోగ్యం, చిరు ధాన్యాలుతో సాధ్యం అని మేడికొండూరు సిఐ కె వాసు అన్నారు. శనివారం ఎన్ఆర్ఐఐటి ఇంజనీరింగ్ కళాశాలలో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో సిఐ వాసు మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణం, ప్రకృతి పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండాల అన్నారు. చిరుధాన్యాలు యొక్క ప్రాముఖ్యతను గురించి వాటి యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు. కాలేజ్ అఫ్ కమ్యూనిటీ సైన్సెస్ అధ్యాపకులు అనురాధ మాట్లాడుతూ చిరుధాన్యాలను మన జీవన విధానంలో ఎలా వినియోగించుకోవాలి, అవి అందించే తక్కువ కార్బోహైడ్రేట్స్, ఫైబర్ మరియు పీచు పదార్థం చాలా ఎక్కువగా ఉండటం వల్ల అత్యధిక రోగనిరోధక శక్తి పెరుగుతుంది అన్నారు. నెహ్రూ యువ కేంద్ర గుంటూరు జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ గత మిషన్ లైఫ్‌లో భాగముగా పర్యావరణ రక్షణ పై పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పులి రవికుమార్ మాట్లాడుతూ యువతకు మంచి అవగాహన జ్ఞానాన్ని కల్పించే విధంగా ఉన్నాయని అన్నారు. పేస్ సొసైటీ అధ్యక్షులు జి శిరీష మిషన్ లైఫ్ పర్యావరణానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భముగా మొక్కలు నాటారు. అతిథులుగా ఎడ్వకేట్ ది సొసైటీ అధ్యక్షులు ఎస్ కె బి ఎస్ అన్సారీ, పేస్ సొసైటీ సెక్రటరీ పారుపల్లి రమేష్, ఎన్ఆర్ ఐ కాలేజీ ప్రిన్సిపాల్ కోట శ్రీనివాసు, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ కె వాసు

ఆర్‌విఆర్ అండ్ జెసి ప్రొఫెసర్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎల్.ఎన్.కె.సాయి మడుపుకు నాగార్జున విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టా ప్రదానం చేసినట్లు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. సాయి మడుపు డాక్టర్ కెఎస్ సాయిరాం పర్యవేక్షణలో 'స్ట్రెంగ్తనింగ్ అండ్ రిపైర్ ఆఫ్ ఆక్సియాల్లీ లోడెడ్ షార్ట్ రీన్ఫోర్స్డ్ కాంక్రీట్ రెక్టాంగులర్ కాలమ్స్, యూజింగ్ జిఎఫ్ఆర్‌పిరాప్' అనే అంశంపై పరిశోధన చేశారు. సాయి ను రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

డాక్టర్ ఎల్‌ఎస్ కె సాయి

ఎపిపిఎస్‌సి 6వ బెటాలియన్‌లో

వాలీబాల్ కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును కమాండెంట్ కె ఎస్ ఎన్ వి సుబ్బారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది, పిల్లలు ఆడుకోవడానికి వాలీబాల్ కోర్టు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఈఎస్ సాయి ప్రసాద్, అసిస్టెంట్ కమాండ్స్ హనుమంతరావు, మల్లికార్జున రావు, దేవానంద్, ఆర్ ఐ లు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

హాజరైన పిల్లలతో బ్యాంక్ అధికారులు

యూనియన్ బ్యాంక్‌లో వినియోగదారుల సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం ఎస్‌బి ముస్కాన్ స్కీమ్ వినియోగదారుల సమావేశం శనివారం గుంటూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రీజనల్ హెడ్‌లు జి.జయజీవన్, జె.అశ్వర్థ నాయక్ మాట్లాడుతూ ఎస్‌బి ముస్కాన్ అనే స్కీమ్ మైనర్ పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకమని తెలిపారు. బ్యాంక్ అందించే వివిధ ఉత్పత్తులు, సేవల గురించి వివరించారు. భవిష్యత్ తరాల వారికి బ్యాంకింగ్ విశిష్టతను తెలియజేశారు. పిల్లలు పాటలు పాడటం, రైమ్స్, కథలు చెప్పటం ద్వారా అలరించారు. ఈ సమావేశంలో చీఫ్ మేనేజర్ శ్రీనివాసకుమార్ హరి, శ్యామలా నగర్, బృందావన్ గార్డెన్స్ శాఖల మార్కెటింగ్ బృందం, బ్రాంచ్ హెడ్‌లు, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్

జెవికె స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన ఆర్జెడి

ప్రజాశక్తి-తెనాలి

స్టాక్ ను పరిశీలిస్తున్న ఆర్జేడీ సుబ్బారావు

ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభానికి ముస్తాబవుతున్న తరుణంలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీకి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలోని స్టాక్ పాయింట్‌కు జీవీకే కిట్లు చేరుకున్నాయి. వాటిని పాఠశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ వి.సుబ్బారావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలల పునః ప్రారంభానికి ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్ అందజేస్తామన్నారు. స్టాక్ పాయింట్ కి ఇప్పటికే పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, బ్యాగులు, ఆక్స్ఫర్డ్ డిక్షనరీ వచ్చాయని, షఉస్, సాక్స్, బెల్టులు రాగానే మొత్తం కిట్ గా తయారు చేసి, ఆయా పాఠశాలలకు పంపడం జరుగుతుందన్నారు. కిట్ లో అందించే ప్రతి వస్తువు యొక్క నాణ్యత పరిశీలించి, యాప్లో వివరాలు పొందుపరుస్థామని మండల విద్యాధికారి ఎం లక్ష్మీనారాయణ చెప్పారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది ఉన్నారు.

పౌర సరఫరాల వ్యవస్థలో హమాలీల పాత్ర కీలకం

హమాలీలకు ఏకరూప దుస్తులు అందజేసిన జెసి రాజకుమారి

ప్రజాశక్తి-గుంటూరు

ఏకరూప దుస్తులు అందచేస్తున్న జెసి తదితరులు

సివిల్ సప్లయిస్ వ్యవస్థలో రైస్ కార్డు దారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయడంలో హమాలీలకు ఎంతో కష్టమైన శారీరక శ్రమ ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి తెలిపారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ గోడౌన్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాల సంస్థలో పని చేస్తున్న హమాలీలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో జెసి రాజ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జెసి మాట్లాడుతూ పేదవారికి ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో రైతుల నుండి మద్దతు ధరకు ధాన్యం సేకరించి మిల్లింగ్ చేసి బియ్యాని బఫర్ గోడౌన్లలో నిల్వ చేసి, ఎంఎల్ఎస్ పాయింట్లకు తరలించి అక్కడి నుండి రేషన్ దుకాణాలకు సరఫరా చేసి, యండియు యూనిట్ల ద్వారా రైస్ కారు దారులకు బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. రైస్ కార్డు దారులకు నాణ్యమైన బియ్యం అందించేందుకు ప్రతి దశలోనూ నిర్దేశిత ప్రమాణాలు పాటించడం జరుగుతుందని, నాణ్యతను అన్ని దశలోను తనిఖీ చేసి సర్టిపై చేయడం జరుగుతుం దన్నారు. బఫర్ గోడౌన్లకు చేరిన బియ్యాన్ని అక్కడి నుండి యంఎల్ఎస్ పాయింట్లకు, అక్కడ నుండి రేషన్ దుకాణాలకు చేర్చడానికి వాహనాలలోకి లోడింగ్, అన్ లోడింగ్ చేయడానికి హమాలీలు ఎంతో శ్రమ పడుతున్నారన్నారు. హమాలీలకు ప్రభుత్వం మూడు జతల ఏకరూప దుస్తులను , వాటి కుట్టు కూలీకి రూ. 1800 నగదును అందిస్తుందన్నారు. కుటుంబ ఆర్థిక అవసరాలకు ఎంతో కష్టమైన పనులు చేస్తున్న హమాలీలు వారి పిల్లలను చక్కగా చదివించుకోవాలని , పిల్లలకు విద్య ఒక్కటే తల్లితండ్రులు ఇచ్చే ఆస్తి అని పేర్కొన్నారు. హమాలీలు ఆరోగ్యంపై ప్రత్యేకంగా శ్రద్ద తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన వారు అనారోగ్య సమస్యలకు ప్రాథమిక దశలోనే మెరుగైన చికిత్స చేయించు కోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలోని వున్న ఏడు ఏంఎల్ఎస్ పాయింట్లలో అవసరం మేరకు తాగునీరు, టాయిలెట్లు సౌకర్యాలు పూర్తి స్థాయిలో వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. సొంత గోడౌన్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని తెలిపారు. హమాలీల ఉద్యోగ భద్రత, కూలి రేట్ల పెంపుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు.

పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జి. లక్ష్మీ మాట్లాడుతూ పౌర సరఫరాల వ్యవస్థలో హమాలీల పాత్ర చాలా కీలకమైనదన్నారు. జిల్లాలోని ఏడు ఏంఎల్ఎస్ పాయింట్లలో 118 మంది హమాలీలు పనిచేస్తున్నారని, వీరందరికి ప్రభుత్వం ఏకరూప దుస్తులను అందిస్తుం దన్నారు. అనంతరం హమాలీలకు ఏకరూప దుస్తులను జెసి అందించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి లక్ష్మీ నారాయణ రెడ్డి, గుంటూరు తూర్పు మండల తహశీల్దార్ నగేష్, పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు, హమాలీల సంఘం అధ్యక్షులు అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టర్ షబీనాకు ఆలపాటి అభినందన

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన వెయిట్ లిఫ్టర్, ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థిని షేక్ షబీనాను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభినందించారు. షబీనా ఇటీవల కేరళలో జరిగిన ఆసియా పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొంది. పోటీల్లో సత్తా చాటిన షబీనా శనివారం కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో ఆలపాటిని కలిశారు. ఈ సందర్భంగా ఆమెను ఆలపాటి అభినందించారు. ఆయన మాట్లాడుతూ 84 కేజీల కేటగిరీలో షబీనా 172.5 కేజీ లు, బెంచ్ ప్రెస్ లో 75 కేజీ లు, డెడ్ లిఫ్ట్ లో 160 కేజీ లు ఓవరాల్ గా 407.5 కేజీ లు బరువు ఎత్తగా వాటికి సంబంధించి 4 బంగారు పతకాలు సాధించినట్లు చెప్పారు. షబీనాకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో మంచి విజయాలు సాధించి దేశానికి, సొంత రాష్ట్రానికి, ముఖ్యంగా తెనాలికి పేరు తేవాలన్నారు.

టిడిపి నేతల్లో పెరుగుతున్న అలజడి



సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న టిడిపి అధిష్టానం గుంటూరు, పల్నాడుజిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ పరిణామం పార్టీలోని సీనియర్ నేతలకు రుచించడం లేదు. నేరుగా పార్టీ అధినాయత్వంపైనే విమర్శలు గుప్పిస్తున్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినవారిలో ఎక్కువ మందిని ఈ సారి మార్చాలని పార్టీ నాయకత్వం యోచిస్తుంది.ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంపై, సిట్టింగ్ ఎమ్మెల్యేలపైన వస్తున్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవాలంటే సొంత ఇంటిని చక్కబెట్టుకోవాలన్న లక్ష్యంతో టిడిపి నాయకత్వం అడుగులు వేస్తోంది. 2014నుంచి 2019 మధ్య ఎమ్మెల్యేలు ఉన్న వారిలో కొంత మందిపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. వీరి వల్ల ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలపై పార్టీ నష్టపోయింది. ఈసారి కూడా వారినే కొనసాగిస్తే వైసిపిపై అసంతృప్తిగా ఉన్న ప్రజలు 'దొందూ దొందే' కదా అన్న భావనతో టిడిపి వైపునకు వచ్చే అవకాశాలు తగ్గుతాయి.అందువల్ల కొత్త అభ్యర్థులను రంగంలోకి తీసుకురాగలిగితే వైసిపిపై ఉన్న వ్యతిరేకత పూర్తిగా తమకు అనుకూలంగా మారుతుందన్న భావన టిడిపి అధినాయకత్వం భావిస్తోంది.

ఇందులో భాగంగా సత్తెనపల్లిలో టిడిపి ఇన్‌ఛార్జిని కోరుకుంటున్న కోడెల శివరామ్‌ను తప్పించి మాజీ మంత్రి కన్నాలక్ష్మీనారాయణకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో శివరామ్ పార్టీ అధినేతలపైనే విమర్శలు గుప్పించారు. చంద్రబాబు తనకు ఐదు నిమిషాలు సమయం ఇవ్వడం లేదని, రూ.5 లక్షలు ఇస్తేనే ఆయనతో కలిసి భోజనం చేసే అవకాశం కల్పిస్తారన్న విమర్శ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన అధిష్టానం కోడెల శివరామ్ వ్యవహార శైలిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్టు తెలిసింది.

కన్నాకు టిక్కెట్టు ఇస్తే తాను టిడిపి అభ్యర్థిగానే పోటీ చేస్తానని శివరామ్ ప్రకటించారు. మరో వైపు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు కూడా పార్టీ అధిష్టానంపై తన అసంతృప్తిని వెళ్లగక్కారు. పార్టీలో ట్రస్టులు, సేవా పథకాల పేరుతో వచ్చే వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రూ. కోటి విరాళం ఇస్తే టిక్కెట్టు ఇచ్చేస్తారా...ఇదెక్కిడి పరిస్థితి అంటూ మండిపడ్డారు. ప్రజలల్లో లేనివారు, ప్రజా సంబంధాలు లేని వారిని కేవలం డబ్బు ప్రాతిపదికన టిక్కెట్టు ఇస్తారా అని తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రియల్టర్ భాష్యం ప్రవీణ్‌ను చిలకలూరిపేట నుంచి పోటీ చేయించాలన్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు ఆయన శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.

పల్నాడు జిల్లాలో గతేడాది జూలకంటి బ్రహ్మారెడ్డికి అవకాశం ఇచ్చిన తరువాత స్థానికంగా కొంత మంది నేతలు పార్టీలో అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పెదకూరపాడు లో కొమ్మాలపాటి శ్రీధర్‌ను అభ్యర్థిగా ప్రకటించాలని ఇటీవల అమరావతి సభలో కార్యకర్తలు కొంత మంది చంద్రబాబు నాయుడ్నికోరగా ఆయన దాట వేయడం పార్టీలో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరిని ఎప్పుడు ఎంపిక చేయాలో తనకు తెలుసు అని మీరు అడిగితే చేయననిచెప్పడంతో శ్రీధర్ వర్గం కొంత నిరాశకు గురైంది.పెదకూరపాడులో శ్రీధర్ స్థానంలో అవసరమైతే మరో కొత్త అభ్యర్థిని తెరపైకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పత్తిపాడులో మాజీ ఐఎఎస్ అధికారి రామాంజనేయులుకు అవకాశం ఇవ్వాలని యోచిస్తున్నారు. తాడికొండ, గుంటూరులోని రెండు నియోజవర్గాల్లో ఇన్‌ఛార్జిలుగా కొనసాగుతున్న వారికి ప్రత్నామ్నాయ అభ్యర్థులు అనేక మంది రంగంలోకి వస్తుండటంతో వీరిలో కొంత అయోమయం నెలకొంది.

(ఎవిడి శర్మ)